పత్రికాప్రకటన కాకినాడ జూలై 30, 2019.

అగష్టు 15 స్వాతంత్య్రదినోత్సవం ఏర్పాట్లును అధికారులు సమన్వయంతో నిర్వహించాలని కలక్టరు డి.మురళీధర్ రెడ్డి అన్నారు.

మంగళవారం కలక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఆగష్టు 15 స్వాతంత్య్రదినోత్సవ నిర్వహణ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేదంలో భాగంగా ఈ సంవత్సరం నిర్వహించే స్వాతంత్య్రదినోత్సవం వేడుకల్లో ప్లాస్టిక్ తో చేసిన వాటిని వినియోగించరాదని అధికారులకు ఆదేశించారు. ముఖ్యముగా త్రాగునీరుకు వాడే వాటర్ బాటిళ్లు, బొకేలు, ప్లాస్టిక్ ప్లేట్లు వినియోగించరాదన్నారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్న వివిధ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులను వారి పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ వేడుకలో ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై నవరత్నాలపై కార్యక్రమాలుండాలన్నారు. వివిధ ప్రభుత్వ సంస్థలచే లబ్ధిదారులకు అందించే అసెట్స్ సంబంధించిన వివరాలు సిద్ధం చేయాలని ఆయా శాఖాధిపతులను కలక్టరు ఆదేశించారు. పచ్చదనం, పరిశుభ్రత ప్రాధాన్యత నిస్తూ వాటిని స్ఫూర్తి నింపే విధంగా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా పారిశుద్ధ్యం బాగుండాలని, త్రాగునీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. విద్యుత్ శాఖ నిరంతరాయం విద్యుత్ వుండే విధంగా చర్యలు చేపట్టాలని వివిధ శాఖల ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్ స్టాల్స్ చక్కగా వుండాలని కలక్టరు అధికారులకు పలు సూచనలు చేసినారు.

ఈ సమీక్షలో ఎస్.పి అద్నాన్ నయిమ్ అస్మి, జెసి లక్ష్మిశ, జెసి-2 జి.రాజకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)